www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 11, జూన్ 2024 పేజీలు : 4


# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి



- మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి

మిగతా2 లో..



# వీరభద్రుడికి దిక్కెవరు..?

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో వెలిసిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయం ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచింది. కోర మీసాలు సమర్పిస్తే కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా పేరొందిన వీరభద్రుడికి నేను కష్టం వచ్చింది. ఆలయానికి చెందిన విలువైన భూమి అక్రమణకు గురవుతుంటే ఏం చేయాలో, ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. తనకు ప్రతినిధులుగా ఉన్న దేవాదాయ శాఖ అధికారులు కొంతమంది దేవుడు కళ్లకు గంతలు కట్టి కబ్జా కోరులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయానికి 22 ఎకరాల 39 గుంటల విలువైన భూమి ఉండగా నేడు అది ఆక్రమణకు గురవుతూ వస్తుంది. ప్రతి ఏటా జనవరిలో జరిగే శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు లక్షలకు పైగా భక్తులు వస్తుంటారు. కానీ జాతర నిర్వహణకు మాత్రం స్థలం కరువైంది.ఆలయ భూములు ఆక్రమణకు గురికావడంతో భక్తులు సైతం సేద తీరేందుకు స్థలం దొరకడం లేదు. జాతర సమయంలో స్థలం లేక రోడ్డు ఇరుకుగా మారి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- హనుమకొండ/ భీమదేవరపల్లి/ (అక్షరం న్యూస్)

- కోర మీసాల స్వామి పై కబ్జారాయుళ్ల కన్ను
- ముందుకు కదలని ఆలయ భూముల సర్వే
- అందినకాడికి కబ్జా చేస్తున్న అక్రమార్కులు
- గతంలో సర్వే చేపట్టిన ఫలితం శూన్యం
- ఆందోళన కలిగిస్తున్న వీరభద్రుడి భూముల పరిస్థితి
- వివాదంగా మారిన సర్వే నంబర్ 29
- ఇంటి దొంగల పనేనని అనుమానాలు..!

2లో..

# బీఈడీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

- ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 10/ అక్షరం న్యూస్ :** ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల నుండి ఉపాధ్యాయ శిక్షణ కొరకు గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం గిరిజన బీఈడీ కళాశాల రాష్ట్రంలోనే అత్యుత్తమ శిక్షణ కళాశాల గా గుర్తింపు పొందిందని, కళాశాలలో విద్యార్థుల హాజరు 100% ఉంటుందని , ఉపాధ్యాయ పోటీ పరీక్షలలో కూడా గిరిజన బీఈడీ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు ప్రథమంగా ఉంటూ ఉద్యోగాలు సాధి స్తున్నారని ఆయన అన్నారు. కళాశాలలో ఉపాధ్యాయ శిక్షణతో పాటు జీవన నైపుణ్యాలు, నైతికత, మూర్తిమత్వ వికాసం, తదితర అంశాల పట్ల ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. గిరిజన బీఈడీ కళాశాల పూర్తిస్థాయి వనరులతో అత్యుత్తమంగా నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఇతర అధికారుల సహాయ, సహకారాలు సూచనలతో మంచి ఫలితాలతో నిర్వహించబడుతుందని, ఇకముందు కూడా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు మరింత సమిష్టి కృషితో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పనిచేయాలని తెలుపుతూ ఈ సందర్భంగా వారికి మరియు విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

# ప్రజాదర్బార్ వినతులను సత్వరమే పరిష్కరించాలి

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్ :** వేసవి సెలవులు వినియోగించుకొని, తిరిగి వారి వారి పాఠశాలలకు చేరుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులు వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున, పిల్లల యొక్క మానసిక స్థితిగతులను సంబంధిత హెచ్ఎం, వార్డెన్ గమనించి వారికి తప్పనిసరిగా వైద్య చికిత్సలు చేయించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన దర్బార్ ప్రారంభానికి ముందు సంబంధిత యూనిట్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం, వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత

మిగతా2 లో..





# గ్రీవెన్స్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** గ్రీవెన్స్ డే"లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు

మిగతా2 లో..

# ఉద్యోగ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి

- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- రాజన్న సిరిసిల్ల జిల్లా నిరుద్యోగ యువతి యువకులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల/ గంభీరావుపేట/జూన్10 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు విలాసాలకు అలవాటైన యువత దృష్టి మళ్లించేందుకు విన్నూత కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఈ నెల 13-06-2024 రోజున సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో సుమారు 60 కి పైగా కంపెనీల సహాయంతో 1000 పైగా ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 10th, Inter, any above degree , B.Tech ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతి యువకులు క్రింద ఇవ్వబడిన లింక్ https://qrfy.io/ZOck3lalpY లో పెరు నమోదు చేసుకోవాలని తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు అందిపుచుకోవడానికి ఇది ఇక సువర్ణావకాశం అని ఎస్పీ తెలిపారు.అనంతరం జాబ్ మేళ కి సంబంధించిన పోస్టర్ ని అధికరులతో కలసి ఆవిష్కరించారు.

# వీరభద్రుడికి దిక్కెవరు..?



(మొదటి పేజీ తరువాయి)

వీరభద్రుడి భూముల్లో పలు అక్రమ నిర్మాణాలు వెలిసినా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆలయ భూముల్లో సైతం శాశ్వత నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఒక పక్క స్థలం లేక జాతర నిర్వహణ కష్టంగా మారుతుంటే దేవుడి భూమిని కాపాడే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు.

**ముందుకు కదలని ఆలయ భూముల సర్వే**

ఆలయ భూముల పరిరక్షణకు కృషి చేయాల్సిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. వీరభద్ర స్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురువుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా సర్వే ఊసే ఎత్తడం లేదు. గతంలో 2018-2019లో నామమాత్రంగానే సర్వే చేపట్టారు. కానీ హద్దులను మాత్రం ఏర్పాటు చేయలేదు. ఆలయానికి సంబంధించిన భూములను కాపాడడంలో దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయానికి చెందిన 22 ఎకరాల 39 గుంటల భూమికి నేడు సుమారు 13 నుంచి 14 ఎకరాల స్థలం మాత్రమే ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దేవుడి భూముల సర్వే చేపట్టడంలో దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఆలయ భూములు తగ్గుతూ వస్తున్నాయి. సర్వే నంబర్ 13, 29 లలో సుమారు



10 ఎకరాల వరకు దేవుని భూమి ఉంది. ఈ రెండు సర్వే సంబర్లలోనే భూమి ఆక్రమణకు గురైందనే అనుమానాలు ఉన్నాయి. కావున ఈ విషయంలో అధికారులు ఏలా వ్యవహరిస్తారో వేచి చూడాలి.

**వివాదంగా మారిన సర్వే నెంబర్ 29**

వీరభద్రుడి దేవాలయ భూముల్లో సర్వేనెంబర్ 29 వివాదంగా మారింది. 29 వ సర్వేనెంబర్ లోని భూమి కబ్జాకు గురైందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత పాలకవర్గ చైర్మన్ పదవీకాలం పూర్తయిన మూడు రోజులకే 29 వ సర్వే నంబర్ లో ప్రహరీ గోడ నిర్మించినట్లు సమాచారం.వీరన్న భూములను కాపాడడంలో అధికారులు విఫలం అయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు. దేవాలయానికి ఉన్న భూమిలో కొంత భాగం హరిత హెూటల్, షాపింగ్ కాంప్లెక్స్, విశ్రాంతి గదుల నిర్మాణానికి కేటాయించారు. కాగా ఆలయానికి ఉన్న సాగు భూములు కాలక్రమేనా ఆక్రమణకు గురవుతూ వస్తున్నాయి. దేవుడి భూమే కదా అని, దేవాదాయ శాఖ అధికారులు దేవుని భూములను పట్టించుకోకపోవడంతోనే కబ్జాకోరులు అందిన కాడికి ఆక్రమించుకుంటున్నారు. వీరభద్రుడి భూములను గతంలో సర్వే చేసినా ఫలితం లేకపోవడంతో మళ్లీ సర్వే చేపట్టినా తూతూ మంత్రంగానే చేపడతారనే వదంతులు వినిపిస్తున్నాయి. దీంతో వీరన్న భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఇంటి దొంగలే కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆలయ భూములు అన్యాక్రాంతం అవ్వడానికి ఇంటి దొంగల హస్తం ఉందని భక్తులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం వీరభద్రుడి ఆలయం పై చిన్న చూపు చూసిందని, తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ దేవాలయానికి సంబంధించిన భూములను, ఆస్తులను కాపాడాలని, త్వరితగతిన వీరభద్రుడి ఆలయ భూముల సర్వే చేపట్టి స్వామివారి భూములకు రక్షణ కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

### దేవుని భూముల సర్వే నంబర్లు..

1. 12/2 లో 1 ఎకరం
2. 14/A లో 1 ఎకరం
3. 28 లో 1 ఎకరం 11 గుంటలు
4. 29 లో 3 ఎకరాల 25 గుంటలు
5. 35 లో 9 గుంటలు
6. 37 లో 1 ఎకరం 3 గుంటలు
7. 39 లో 1 ఎకురం 26 గుంటలు
8. 40 లో 1 ఎకరం 1 గుంట
9. 42 లో 29 గుంటలు
10. 97 లో 2 ఎకరాల 3 గుంటలు
11. 95 లో 1 ఎకరం 17 గుంటలు
12. 13/A లో 2 ఎకరాల 15 గుంటలు
13. 13/Eలో 3 ఎకరాల 12 గుంటలు

**మొత్తం: 22 ఎకరాల 39 గుంటలు**

**ఆలయ భూములు కబ్జాకు గురైనట్లు అనుమానాలు ఉన్నాయి..**



వీరభద్ర స్వామి ఆలయానికి 22 ఎకరాల 39 గుంటల భూమి ఉంది. ఆలయ భూములు కబ్జాకు గురైనట్లు అనుమానాలు ఉన్నాయి. దేవాదాయ శాఖ సర్వేయర్, ప్రభుత్వ సర్వేయర్ ఆధ్వర్యంలో ఈ నెలలో ఆలయ భూములను సర్వే చేపిస్తున్నాం. హద్దులు ఏర్పాటు చేసే విధంగా దేవాదాయ శాఖ నుంచి అనుమతులు తీసుకుంటాం. ఆలయ భూముల్లో ఎవరైనా నిర్మాణాలు చేపడితే వాటిని నేలమట్టం చేసి వారిపై చర్యలు తీసుకుంటాం. సర్వే అనంతరం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆలయ భూముల పరిరక్షణకు చర్యలు చేపడతాం.

**– పి. కిషన్ రావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి**

## ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**




**ఖమ్మం /తల్లాడ జూన్ 10 (అక్షరంన్యూస్):** ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవిన్యూ అధికారులతో ధరణి, రిజిస్ట్రేషన్ల పెండింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్ అప్లోడ్ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. తహశీల్దార్లు ఫిజికల్ ధరణి ఫైళ్లను అప్లోడ్ చేస్తే, ఆర్డీవోల లాగిన్ కు వస్తాయని, ఆర్డీవోలు పరిశీలించి అదనపు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ స్లాట్ల పరిష్కారం పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ధనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ వ్యాధుల పట్ల, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి హైదరాబాద్ నుండి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు, వరదల వలన నష్టం కలగకుండా ముందస్తుగా శిథిలమైన, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వెంటనే కూల్చి వేయాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరదల ధాటికి నివాస గృహాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున, త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచాలని, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కుప్పలను మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీజన్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పరిషత్ సీఈఓ ఎస్. వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులకు ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం, గ్రామం నుండి నేలమలిఏసుబాబు, తనకు సర్వే నెంబర్ 133/5లో గల 0.20 ఎకరాల భూమిని వేరే వ్యక్తి ఆక్రమించుకున్నారని, న్యాయం చేయగలందులకు కోరగా, మండల తహశీల్దార్ ను తగుచర్యకై ఆదేశించారు. వేంసూరు మండలం ఎర్రగుంటపాడు నుండి వాసం లక్ష్మయ్య, తనకు 2 ఎకరాల భూమికి పాస్ పుస్తకం ఉన్నట్లు, అట్టి భూమి సర్వేకు దరఖాస్తు చేసినట్లు, సర్వే చేయించగలందులకు కోరగా, సర్వే అండ్ ల్యాండ్ ఏడి ని తగుచర్యలకై ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం మామూనూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో తమకు వృత్తి, నైపుణ్య పరీక్షలు నిర్వహించి సభ్యత్వం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా మత్స్య శాఖ ఏడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ అన్నారు. శ్రీరామ్ నగర్, ఖమ్మం కు చెందిన కొత్తపల్లి శ్రీనివాసరావు, తనకు చింతకాని మండలం పాతర్లపాడు లో సర్వే నెం లు 19, 19/ఇ లో 2.04 కుంటల భూమి ఉన్నట్లు, పట్టాదారు కాలంలో, అనుభవదారుని కాలంలో తన తండ్రి పేరుకు బదులుగా ఇతరుల పేర్లు ఉన్నట్లు, ఇట్టి నమోదును సవరించవలసినదిగా కోరగా, తహశీల్దార్ కు తగుచర్య కై ఆదేశించారు. సత్తుపల్లి నుండి పఠాన్ పాష, తనకు పక్షవాతం వచ్చి, కాలు, చేయి పనిచేయక ఇబ్బందులు పడుతున్నట్లు, తనకు వికలాంగుల పెన్షన్ ఇప్పించగలందులకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్య కై ఆదేశించారు. పాల్వంచ నుండి ఎండి. అమీనా బేగం, తన కుమారుడు, తన భర్త ఉద్యోగం తీసుకున్నారని, తనను చూసుకుంటానని చెప్పినను, తనను పట్టించుకోవడం లేదని, తన కుమారుని వేతనం నుండి సగం వేతనం ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవో ను తగుచర్య కై ఆదేశించారు. శ్రీరాంనగర్ రోడ్ నెం. 9 నుండి బత్తుల వెంకటేశ్వర్లు, ధ%శీ%సలాపురం సర్వే నెం. 55ఈ, 55ఉ, 55ఊ, 55రు, 55రూ, 55లు, 55లూ గల వెంచర్ లకు లే అవుట్ పర్మిషన్ ఉన్నది, లేనిదీ తెలియజేసి, డాక్యుమెంట్లు ఇప్పించగలందులకు కోరగా, డిపిఓ ను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి, సిహెచ్. వెంకటరమణ, తాను దివ్యా%శీ%గుడినని, ఎంఏ, బిఇడి చదివినట్లు, ఉద్యోగం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ట్ర%శీ%క్ రోడ్, ఖమ్మం నుండి, జూలకంటి రమణమ్మ, తన భర్త స్వాతంత్ర్య సమరయోధుడిగా పెన్షన్ పొందేవారని, వారు చనిపోయాక ఇబ్బందులు వచ్చాయని, ప్రభుత్వ పథకాలు, ఇంటి స్థలం ఇప్పించగలందులకు కోరగా, కలెక్టరేట్ పర్యవేక్షకుని తగుచర్య కై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు సర్వే నెం. 7, 10, 11, 12 నందు గల భూముల పాస్ బుక్ దారులు ఎన్ఓసి మంజూరు కు కోరగా జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతాండ నుండి బి. సత్యనారాయణ, మున్నేరు బ్రిడ్జి నుండి పెద్దతాండ వరకు వీధి దీపాల ఏర్పాటుకు కోరగా, ఖమ్మం రూరల్ మండల అభివృద్ధి అధికారికి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్లు పెండింగ్ గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్షించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి. గణేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ వినతులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పౌడు భూముల సమస్యలు, పోడు భూముల పట్టాల కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు, గురుకులం కళాశాలలో సీట్లు ఇప్పించుట కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు మోటార్లు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించు కోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పిం చారని ఆయన అన్నారు. అశ్వాపురం మండలం గొంది గూడా గ్రామానికి చెందిన రామయ్య పోడు పట్టాలో పేరు మార్పు కొరకు, ములకలపల్లి మండలం పోతూరు గ్రామానికి చెందిన సరోజిని పోడు భూముల పట్టా ఇప్పించుట కొరకు, ఇల్లందు మండలం కు చెందిన వాంకు డోత్ భారతి కుటుంబాన్ని పోషించు కోవడానికి డైలీ వేజ్ ఉద్యోగం కొరకు, బూర్గంపాడు మండలం వీర వెండి గ్రామానికి చెందిన వెంకటేష్ మరియు 12 మంది గిరిజనులు వారి గ్రామానికి కరెంటు స్తంభాలు కరెంటు లై ను బోరు మోటార్లు ఇప్పించుట కొరకు, ఆళ్ల పల్లి మండలం రామోజీ గూడెం గ్రామానికి చెందిన 15 మంది గిరిజనులు వారి పొలాలకు త్రీ పేస్ కరెంట్ లైన్ ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం రాజు నగర్ గ్రామానికి చెందిన శ్రీమతి సుజాత మరియు 20 మంది గిరిజన కుటుంబాలు పంటలు పండించు కోవడానికి బోర్లు వేయించుటకొరకు, అశ్వాపురం మండలం తుమ్మలచెరువుకు చెందిన సంగీత గురుకులం కళాశాలలో సీటు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు తో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం వెంకటేశ్వర రాజు, ఏ డీ ఎం హెచ్ ఓ భాస్కర్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్ రావు ,మేనేజర్ ఆదినారాయణ,ఎస్ డి సి వెంకటేశ్వర్లు ,వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్నారుగూడెంలో విద్యుత్‌కు అంతరాయం



**ఖమ్మం/తల్లాడ జూన్ 10 (అక్షరం న్యూస్):** ఈనెల 11వ తేదీన తల్లాడ మండలంలోని అన్నారూగూడెం ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారి రాజేష్ విలేకరులకు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అన్నారుగూడెం, గోపాలపేట, నరసింహారావు పేట లక్ష్మీనగర్ గ్రామలకువిద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగునని వెల్లడించారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రమాద భారీతంగా ట్రాన్స్‌ఫార్మర్లు...



**మెదక్ బ్యూరో, చిలిపిచేడ్, జూన్10(అక్షరం న్యూస్):** ట్రాన్స్కో అధికారుల అలసత్వం నిర్లక్ష్యం కారణంగా మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలోని ఈశ్వారయ్య కుంటలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాద భారీతంగా మారాయి. 11 కేవి కరంట్ స్థభం క్రాక్ వచ్చి ఒక్కసైడ్ ఒంగింది. సమత్సరకాలంగా అధికారులకు పిర్యాదు చేసినా ఏ మాత్రం ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కరెంట్ పోల్స్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## వెల్లువెత్తిన అభిమానం..

**- ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు**



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 10 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం పొలంపల్లి, నర్సింగపూర్ గ్రామలల్లో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్బంగా పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి, విద్యార్థులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పొలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణకు భగవంతుని ఆశీస్సులతో పాటు ప్రజల దీవెనలు సంపూర్ణంగా ఉన్నాయానీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎమ్మెల్యే కవ్వంపెల్లి ఎదగాలని ప్రజల పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిని పరామర్శించిన రాజిరెడ్డి



**మెదక్ బ్యూరో, చిలిపిచేడ్, జూన్ 10(అక్షరం న్యూస్):** చిలప్ చేడ్ మండలం శీలంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ ఎంపీటీసీ నారన్నగారి లలిత కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం కౌడిపల్లి మండలం లింగంపల్లి గ్రామంలో నేడు మరణించిన గొల్ల మౌనిక అంత్యక్రియలలో పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి. ఈ కార్యక్రమంలో చిలుముల సుహాసిని రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మంత్రులు, కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలి





**- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో గత మూడు నెలలుగా కాంట్రాక్టర్ వర్కర్స్‌కు జీతాలు రాని వైనం..**

**- కాంట్రాక్టర్ వర్కర్స్‌కు జీతాలు ఇవ్వాలని నిరసన**

**ఖమ్మం/ తల్లాడ జూన్ 10 (అక్షరంన్యూస్):** ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో గత 3 నెలలుగా కాంట్రాక్టర్ వర్కర్స్‌కు జీతాలు ఇవ్వకుండా పని చేయించుకుంటున్నారు. వెంటనే వారికి జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, ఇఫ్టూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈరోజు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం నుంచి వంద మంది కాంట్రాక్ట్ కార్మికులు విధులు మానుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ , ఇఫ్టూ నాయకులు టి విష్ణు, రామయ్య మాట్లాడుతూ 3 నెలలుగా జీతాలు రాకపోతే వారి కుటుంబ పోషణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. వారికి ఇచ్చే జీతం కేవలం కనీస ఖర్చులకు కూడా సరిపోదు అని, ఇచ్చే తక్కువ జీతం కూడా 3 నెలలు రాకపోతే కుటుంబంలో రోజూ వారీ ఖర్చులు వారికి ఎవరూ ఇస్తారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు. గత కొంతకాలంగా చాలా సార్లు ఆందోళన చేసినా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు అని విమర్శించారు. గవర్నమెంట్ హాస్పిటల్ ప్రభుత్వం మెడికల్ కాలేజీ గా ఏర్పడిన తర్వాత ఈ సమస్య మరింత జటిలం అయిందని ఆరోపించారు . కాలేజీ ప్రిన్సిపాల్, హాస్పిటల్ సూపరింటెండెంట్, జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రులు ఈ సమస్యపై దృష్టి సారించి వారికి వెంటనే జీతాలు ఇచ్చే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా నాయకులు వై. విక్రమ్, నాయకులు శ్రీను, అంబేద్కర్, జగదీష్, ఉపేంద్ర , వెంకటరమణమ్మ, రాములమ్మ, హరిష్, నాగరాజు, నాగమణి , స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా గ్రామ పాలన





**- ప్రభుత్వ పాఠశాలలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు**

**- బొల్లోనిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లి సుమన్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 10(అక్షరం న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో గ్రామస్థాయి పాలన అస్తవ్యస్తంగా మారిందని బొల్లోనిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లి సుమన్ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బొల్లోనిపల్లి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో స్థానిక ప్రజాప్రతినిధులు తూతూ మంత్రంగా పనులు చేపట్టారని విమర్శించారు. గ్రామానికి మంజూరైన పల్లె ప్రకృతి వనాన్ని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారని, దీంతో పాఠశాలలు పునః ప్రారంభమయ్యే సమయంలో చెట్లు ఇబ్బడి ముబ్బడిగా పెరగడంతో పాఠశాల ప్రాంగణం అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు. దీంతో పాములు, తేళ్లు సంచరించే అవకాశం ఉందని, విద్యార్థులకు ప్రమాదకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనాన్ని వేరే చోటికి మార్చాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సామూహిక మరుగుదొడ్లకు సంబంధించిన వస్తువులను అప్పటి గ్రామ ప్రజా ప్రతినిధి తన ఇంటికి వాడుకుంటున్నాడని ఆరోపించారు. సామూహిక మరుగుదొడ్లను పునరుద్ధరించడంతో గ్రామంలోని ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గతంలో పాఠశాలలోని గదులకు సంబంధించిన విలువైన కలపను మళ్లీ అదే ప్రజా ప్రతినిధి ఆనాడు తక్కువ ధరకు వేలం వేసి దక్కించుకున్నారని స్పష్టం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని కోరారు. అప్పటి ప్రజా ప్రతినిధి నిర్వాకంతో గ్రామ పరిపాలన కుంటుపడిందని మండిపడ్డారు.

# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 10 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి ఎమ్మెల్యే కవ్వంపెల్లి అభిమాని మహమ్మద్ ఆశిక్ పాషా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశాడు. వరుసగా ఐదవ సారి రక్తదానం చేసిన మహ్మద్ ఆశిక్ పాషాను కాంగ్రెస్ నాయకులు అభినందించారు.



# జుక్కల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి

**- జావీద్ పటేల్**



**మద్నూర్ / జూన్ 10 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గం కేబినెట్ విస్తరణలో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు మంత్రి పదవి ఇవ్వాలని మైనారిటీ ముస్లిం వర్గస్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్తున్నారు. సోమవారం రోజున సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జావీద్ పటేల్ ప్రెస్ మీట్ ద్వారా వెనుకబడిన జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కొరకు ఉన్నత విద్యా జ్ఞానం కలిగిన ఎమ్మెల్యే కాంతారావు కు మంత్రి పదవి ఇచ్చి నియోజక వర్గం అభివృద్ధి కు సుమార్గం అయ్యే విధంగా రాష్ట్ర ఆదిష్టణం దృష్టి వహించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి తెలంగాణ రాష్ట్రంలో జుక్కల్ నియోజక వర్గం కు మంత్రి వర్గంలో చోటు కల్పించలేకపోయారని తెలిపారు. అన్ని నియోజక వర్గాలు అభివృద్ధి తో సస్యాషమలం గా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చిట్ట చివరిగా రెండు రాష్ట్రాల సరిహద్దులకు తోడుగా ఉన్న జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి పూర్తి స్థాయిగా వెనకబడి ఉన్న విషయాన్నీ తెలియజేశారు. రాష్ట్ర ఆదిష్టణం వెనుకబడిన జుక్కల్ నియోజక వర్గం సస్యాశామాలం కొరకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని అన్ని వర్గాల వారు ముక్తాకంఠం తో కోర్తున్నారు. జుక్కల్ నియోజక వర్గాన్ని మంత్రి పదవి ఇస్తేయ్ తోట లక్ష్మీకాంతారావు సహకారం తో ఇక్కడ ప్రాంతం విద్యా పరంగా కానీ, వైద్య పరంగా ముందంజలో ఉండటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఏ పార్టీ కూడా జుక్కల్ నియోజక వర్గం కు చిన్న చూపు చూడటం తప్ప మంత్రి పదవి ఇచ్చిన దాఖలాలు లేవనని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆదిష్టణం కాంతారావు కు మంత్రి పదవిలో చోటు కల్పించాలని నియోజక వర్గం ప్రజలు కోర్తున్నారు. జహిరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ ఎంపీ గా సురేష్ షేట్కార్ గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ క్రియ శిలా నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, అన్ని వర్గాల వారి ప్రజలకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ప్రెస్ మీట్ లో జావీద్ పటేల్ తో పాటు మైనారిటీ నాయకులు రాజా, ఖాజా, మహేమూద్,ఇస్మాయిల్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో చెరువుల అభివృద్ధికి కృషి

**- డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 10/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. హైదర్‌షాకోట్ లోని ఎర్రకుంట పూడికతీత పనులను గత 10 రోజులుగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎర్రకుంట కట్టకు సపోర్ట్‌గా నిర్మించనున్న కాంపౌండ్ వాల్ బెస్‌మెంట్ పనులను డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమిషనర్ శరత్‌చంద్ర తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పోరేషన్‌లో చెరువులను సుందరీకరించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ మేరకు తమ వంతుగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ యాదయ్య, సీనియర్ నాయకులు టింకు రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యుడు రవికాంత్ రెడ్డి, కాంట్రాక్టర్ రామ్ రెడ్డి, లక్ష్మి నగర్ కాలనీ అధ్యక్షులు, భాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలి

**- ఆసుపత్రి సమస్యల పై ఐద్వా , డివైఎఫ్ఐ సర్వే**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 10/ అక్షరం న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఐద్వా డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీతాలక్ష్మి సతీష్ బాబులు మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్నటువంటి అతి పెద్ద ఏరియా హాస్పిటల్ లో 76 మంది డాక్టర్స్ ఉండాలి కానీ ప్రస్తుతం 17 మంది డాక్టర్స్ మాత్రమే ఉన్నారని అన్నారు. ఏజెన్సీ కేంద్రమైన ప్రభుత్వ ఏరియా హాస్పటల్లో 17 మంది డాక్టర్స్ సరిపోవటం లేదు ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డెలివరీకి వచ్చిన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం గైనకాలజిస్ట్ డాక్టర్ ఒక్కరూ మాత్రమే ఉన్నారని ,ఆ డాక్టర్ ప్రస్తుతం ఉదయం మాత్రమే హాస్పటల్లో ఉంటున్నారని నైటు వచ్చిన డెలివరీ మహిళలు చాలా ఇబ్బందులకి గురి అవుతున్నారని ఆరోపించారు.డెలివరీకి వచ్చిన మహిళలను కొత్తగూడెం దగ్గర ఉన్నటువంటి రామవరం గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురిటి నొప్పులతో బాధపడే గర్భిణీ మహిళలు అక్కడికి వెళ్లాలంటే ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. అదేవిధంగా వర్షాకాలం జ్వరాల సీజన్ ముఖ్యంగా డెంగ్యూ ,మలేరియా లాంటి విషపూ జ్వరాలకు సీజన్. ఈ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో వెంటనే ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరతను తీర్చి సరిపోను సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమస్యలను పరిష్కరించకపోతే మహిళా సంఘం డివైఎఫ్ఐ తో పాటు ఇతర ప్రజాతంత్ర సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి ,జిల్లా నాయకురాలు ఎన్ లీలావతి, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు, మాజీ టౌన్ నాయకులు సంతోష్ కుమార్ ,ఐద్వా ఆఫీసు బెర్రర్స్ రాదా, టౌన్ కమిటీ సభ్యులు డి కనక శ్రీ, నాగలక్ష్మి ,ఎస్కే ఆలీమా, వై పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**





**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 10 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అనుమతి లేని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ కలెక్టర్ కు ఇచ్చిన వనితి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య సంవత్సరం ప్రారంభం అవుతున్నందున ప్రభుత్వ అనుమతి లేని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల మీద చర్యలు తీసుకోవాలని మరియు కొన్ని పాఠశాల యాజమాన్యాలు అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని కొన్ని పాఠశాలలకు అట స్థలాలు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని అట్టి విద్యాసంస్థలు పైన చర్యలు తీసుకోవాలని ప్రతి పాఠశాలలో నోటీసు బోర్డు లో ప్రతి తరగతి కి సంబంధిన ఫీజు వివరాలు తెలిపే విధంగా ఉండాలని విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి బంగారు బాటకు దారి చూపాలని అన్నారు. దీనికి గాను కలెక్టర్ స్పందించి అలాంటి పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ అన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు రుద్రవేని సుదీప్, కొడం వెంకటేష్, తిరుపతి, భాను, కోటి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు వైర్లు తొలగించండి "సారు"

**-ప్రాణాలతో చెలగాటమాడుతూ అనేకసార్లు మొరపెట్టుకున్న స్పందించని సెస్ అధికారులు**

**-సెస్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన ఓ రైతు**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 10 (అక్షర న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో సోమవారం రోజున సిరిసిల్ల సెస్ కార్యాలయము ముందు ఓ రైతు ఆందోళనకు దిగారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన గంధం రమేష్ కు వ్యవసాయ భూమి ఉన్నది. తన వ్యవసాయ భూమిపై కరెంటు వైర్లు లూజుగా వేలాడుతుఉన్నాయని వ్యవసాయం చేసేటప్పుడు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నానని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నా భార్యకు కరెంటు షాక్ తగిలిందని అదృష్టవశాత్తు ప్రమాదం తప్పిందని తెలిపారు. నా సమస్యను సెస్ అధికారులకు అనేకసార్లు విన్నవించిన పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మా తండ్రి కరెంటు పోల్లకు అదనంగా డబ్బులు చెల్లించాడని అయినా మళ్లీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వాపోయాడు. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి అదనంగా కరెంటు పోల్లు వేసి వైర్లను సరిచేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు.